




# విజయభాను








విశాఖపట్నం, మంగళవారం 27-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 66 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పోలీసు సేవలకు

# శాల్యూట్

### ఉగ్రదాడికి పదేళ్లు పూర్తి

### రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ నివాళి



( ఫైల్ ఫోటో )

దిల్లీ: యావత్ భారతాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడులు జరిగి సరిగ్గా నేటికి పదేళ్లు. సముద్రమార్గం ద్వారా దేశంలోకి ప్రవేశించిన 10 మంది లష్కరే తోయిబా ముష్కరులు 12 ప్రాంతాల్లో మారణహోమం సృష్టించారు. 166మంది అమాయక ప్రజలను బలితీసుకున్నారు. ఈ దుర్ఘటనకు నేడు పదేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నివాళులర్పిం చారు. దాడిలో ఉగ్రవాదులతో పోరాడి అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించు కున్నారు.

ముంబయి దాడి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులు, భద్రతా సిబ్బందికి సెల్యూట్. ఉగ్రవాదాన్ని తరిమికొట్టేందుకు, బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు భారత్ కట్టుబడి ఉంటుంది అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ట్విటర్‌లో పేర్కొన్నారు.

ముంబయి 26/11 ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తున్నా. బాధిత కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటాం. ప్రాణాలకు సైతం తెగించి ఉగ్రవాదులతో పోరాడి అమరులైన పోలీసులు, భద్రతాసిబ్బందికి ఈ దేశం శిరస్సు వంచి నమస్కరిస్తోంది అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

**ధీర పోలీసులకు ఘన నివాళి**
**మహారాష్ట్ర సీఎం ఫడణవీస్**

ఇక దాడి జరిగి పదేళ్లవుతున్న సందర్భంగా దక్షిణ ముంబయిలోని 26/11 పోలీసుల స్మారక స్థలం వద్ద మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, పోలీసు ఉన్నతాధికారులు నివాళులర్పించారు. ముంబయి వాసుల భద్రత కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ధీర పోలీసులకు ఘన నివాళు లర్పించా. వారి త్యాగం ఈ దేశానికే గర్వకారణం అని సీఎం ఫడణవీస్ అన్నారు.

## రైతన్న కోసం పంచ నదుల

# మహాసంగమం

- గోదావరి-పెన్నా నదుల అనుసంధానం
- సూక్ష్మ సేద్యం ద్వారా అద్భుత ఫలితాలు
- పశు గణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
- సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: గోదావరి-పెన్నా నదుల అనుసంధానం ద్వారా మరో చరిత్రకు శ్రీకారం చుడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే గోదావరిని కృష్ణా నదితో అనుసంధానం చేశామని, పంచ నదుల మహా సంగమమే మన లక్ష్యమని పేర్కొన్నారు. నీరు-ప్రగతిపై సీఎం సోమవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అనంతపురంలో సూక్ష్మ సేద్యం ద్వారా తరువాయి 2లో..

# సమస్యలు అధిగమించి అభివృద్ధివైపు..



- 2050కి ప్రపంచంతోనూ పోటీ పడాలి
- .పేపర్ లెస్ గవర్నమెంట్ అమలు చేస్తున్నాం
- 'ఫిక్కీ' సమావేశంలో నారా లోకేష్

విశాఖపట్నంః రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రెజెంటేషన్ ఇచ్చిన మంత్రి నారా లోకేష్ రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొన్నాం . ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం తక్కువగా ఉంది. కేవలం నాలుగేళ్లలోనే సమస్యలను అధిగమించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటి గానూ, 2029 దేశంలో నెంబర్ వన్ స్థానంలోనూ, 2050కి ప్రపంచంతోనూ తరువాయి 2లో..

# రైతు రాజ్యమే రామరాజ్యంగా..

ఉచిత విద్య, వైద్యం జనసేన లక్ష్యం
40 సంవత్సరాల అనుభవం అవినీతి చేస్తే
4 సంవత్సరాల అనుభవం కన్నీరు తుడిచింది
మహిళలకు ప్రత్యేక బ్యాంకులు
ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే నిలదీయండి
జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



రావులపాలెంః రైతు రాజ్యమే రామరాజ్యంగా రైతే వెన్నెముకగా భావించి తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించే విధంగా జనసేన పార్టీ పోరాడుతుందని జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో జనసేన పోరాట యాత్ర బహిరంగ సమావేశానికి కొత్తపేట నియోజక వర్గ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభకు వేలాదిగా జనసైనికులు తరలిరాగా ముఖ్య అతిధిగా పవన్ కళ్యాణ్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌లు హాజరయ్యారు. అశేషంగా హాజరైన జనసైనికులను చూసి పవన్ తరువాయి 2లో..

# మీ బాధలే నా బాధలుగా..

- బాధితులను ఓదార్చేందుకే వస్తున్నా
- అధికారంలోకి రాగానే హామీలు నెరవేరుస్తా
- ప్రజాసంకల్ప యాత్రలో జగనన్నకు జననీరాజనం
- 306వ రోజుకు చేరుకున్న యాత్ర



శ్రీకాకుళంః శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గం, నడిమికెల్ల శివారులోని శిబిరం నుంచి యాత్ర ప్రారంభించారు జగన్. శిబిరం వద్దకు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు. అభిమానులు తరలివచ్చారు. యాత్రకు అన్ని వర్గాల ప్రజల సంఘీభావం తెలిపారు. పాదయాత్ర ప్రారంభంలోనే విక్రమపురం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వైయస్ జగన్ ముందుగా ఆవిష్కరించారు. అనంతరం విక్రమపురంలో జననేతను స్థానిక రజకులు కలిశారు. ఆదరణ పథకంలో తమకు ప్రభుత్వం ఏ మేలు చేయలేదని ఫిర్యాదు చేశారు. వాషింగ్ మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, ఇతర పనిముట్లు, ఉపకరణాలు ఏవీ తమకు ఈ ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆక్షేపించారు. గ్రామంలో పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు జననేతను కలిశారు. తమకు ఎంతో నష్టం కలగజేస్తున్న కాంట్రిబ్యూటరీ పింఛను పథకం (సీపీఎస్) రద్దు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. తాను అధికారం చేపడితే సీపీఎస్ రద్దు చేస్తామని తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన టీడీపీ, రాష్ట్రంలో మాత్రం ఈ అంశంపై కమిటీ ఏర్పాటు చేస్తానని చెప్పడాన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తప్పుబట్టారు. సీపీఎస్ రద్దుపై సానుకూలంగా జగన్ స్పందించడంతో ఉపాధ్యాయులు అంతులేని హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత తరువాయి 2లో..






**అసత్య ఆరోపణలు సహించేదిలేదు**
-- మళ్ళ విజయప్రసాద్
( వార్త 8వ పేజీలో )

# లోక్‌సత్తా పార్టీలో జేడీ

- ప్రజా సమస్యల పరిష్కారానికే కృషి
- సొంత పార్టీ ఆలోచనకు ఫుల్‌స్టాప్



హైదరాబాద్: సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ లోక్‌సత్తా పార్టీలో చేరారు. సొంత పార్టీ పెట్టే ఆలోచనను ఆయన విరమించుకున్నారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీల్లో చేరతారంటూ ఆయనపై పుకార్లు వచ్చాయి. వాటన్నింటికీ పులుస్టాప్ పెడుతూ లోక్‌సత్తాలో తాను చేరుతున్నానంటూ లక్ష్మీనారాయణ సోమవారం ప్రకటించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వస్తున్నానంటూ సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ చేసిన ప్రకటన.. ఇరు రాష్ట్రాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆయన ఏ పార్టీలోకి వెళ్తారా అని పలు చర్చలు జరిగాయి. సొంతంగా పార్టీ తరువాయి 2లో..




# విద్యార్ధులకు సైకిళ్లు పంపిణీ



అనకాపల్లి : దళపతి మండలంలో దిబ్బపాలెం గ్రామంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు అనకాపల్లి నియోజవర్గ జనసేన నాయకులు కొణ తాల సీతారం ముఖ్య అతిధిగా హాజరై ఆరుగురు పేద విద్యార్ధులకు సైకిల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దూర ప్రాంతాలలో ఉన్న విద్యార్ధులు పాఠశాలల, కళాశాలలకు వెళ్లడానికి ఇబ్బం దులు పడు తున్నారని తన దృష్టికి గ్రామస్తులు తీసుకురావడంతో తన వంతు సహాయం చేసానని అన్నారు. అలాగే తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారి కుటుంబానికి ప్రతీ నెల 25 కేజీల బియ్యం, 500 ఆర్ధిక సహాయం తన సంస్థ ఎస్ఆర్బి కెమికల్స్ ద్వారా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పీలా శంకర్, కాండ్రేగుల సునీల్, మారిశెట్టి శ్రీనివాసరావు, దాడి బుజ్జి దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, నిమ్మదల సురేష్ రంగ, జ్యోతిర్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే చాంపియన్‌కు

# సీతారాం అభినందన



అనకాపల్లి : పట్టణంలోని ఎఎంసి కాలనీకి చెందిన కె. వినోద్ కుమార్ అనే కరాటే చాంపియన్ ను జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈసందర్భంగా సీతారాంను సోమవారం జనసేన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి కాలనీ జనసేన నాయకులు రాజనాల శ్రీకాంత్, జింబో తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్‌పీడీసీఎల్‌కు

# మరో ఐదు జాతీయ అవార్డులు



విశాఖపట్నం : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తూ నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తూ, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో సంస్థ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈఎ డీసీఎల్)కు మరో ఐదు జాతీయస్థాయి అవార్డులు లభించాయి. కర్నాటక రాష్ట్రంలో బెల్గాం నగరంలో ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి 24వతేదీ వరకు 19వ ఇప్పాయ్ రిట్రీల్-2018 సదస్సు జరిగింది. ఈ సదస్సులో భాగంగా జరిగిన పవర్ అవార్డ్స్-2018 ప్రధాన కార్యక్రమం సంద ర్భంగా ఏపీఈపీడీసీఎల్ హెచ్.వై.దొర తరఫున జనరల్ మేనేజర్ కె.వి. సి.హెచ్. పంతులు ఈ అవార్డులను అందు కున్నారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన 12వ భారత ఇంధన సదస్సు-2018లో ఏపీఈపీ డీసీఎల్‌కు ఈ నెలలోనే మరో మూడు జాతీయ అవార్డులు లభిం చడం పట్ల సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల అత్యుత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ జాతీయ అవార్డులు అందుకుం టుందని పేర్కొన్నారు. సంస్థకు జాతీయ అవార్డులు లభించడం పట్ల అధికారులు, సిబ్బందికి సిఎండి హెచ్‌వై.దొర, బొడ్డు శేషు కుమార్, టివియస్ చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.

# 114వ మేరీమాతా ఉత్సవాలకు సర్వం సిద్ధం



విశాఖపట్నం: విశాఖ పోర్టు రోజ్‌హిల్ కొండపై వెలసిన మేరీమాత ఆలయంలో కొండగుడి పండుగ వచ్చే నెల 8వతేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ డైరెక్టర్ ఫాదర్ డోలా వేలంగిణీరావ్ తెలిపారు. సోమవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29 నుంచి డిసెంబర్ 7వతేదీ వరకు కొండగుడి గుహ దగ్గర నవదిన ప్రార్ధనలు మొదలవుతాయని అన్నారు. ఈ పండుగ 114వ మేరీ మాత ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. 8వతేదీన తెల్లవారుజాము 4.30 నుంచి సాయంత్రం 6 వరకు మేరీమాతకు గుహ దగ్గర ఆలయంలో తెలుగు, ఆంగ్లంలో దివ్యపూజలు వుంటాయని వెల్లడించారు. విశాఖపురి మేరీ మాత ద్వైమాసపత్రిక, బైబిల్ క్విజ్, పదకేళిలి గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు సాయంత్రం తెలుగులో దివ్యపూజ నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఫాదర్ పక్కి దేవాదాస్, కొటక్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.ఎల్.రవికుమార్ పాల్గొన్నారు.

# ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం

భీమునిపట్నం : భీమిలి మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకల ఏర్పాట్లుపై సోమవారం ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం వేడుకల సభా ప్రాంగణం మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. డిశంబరు 1వ తేదీన జన్మదిన వేడుకలలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు పాల్గొనాలని భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జీ విజయ్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు , ఏఎంసీ ఛైర్మన్ కోరాడ నాగభూషణం , గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు , భీమిలి, తగరపువలస, భీమిలి మండలం, పద్మనాభం మండలం 4,5,6 వార్డుల పార్టీ ప్రెసిడెంట్లు గంటా నూకరాజు , కొప్పల రమేష్ , డిఏఎన్ రాజు , కాళ్ల నగేష్ , మన్యాల సోంబాబు, పిల్లా నర్సింగరావు , చెట్టుపల్లి గోపి , కార్యదర్శులు గొలగాని నరేంద్ర, దేముల్లు, పద్మనాభం జడ్పీటీసీ దామోదర రావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జహనారా, దాసరి శ్రీను, అర్బన్ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు పోతిన వెంకట్రావు , నాగోతి సూర్యప్రకాశరావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హరహర మహాదేవ శంభో శంకర శివనామస్మరణతో సబ్బవరం శివాలయాలు



**సబ్బవరం సాయినగర్‌లో శివపంచాయతన ఆలయంలో పూజలు చేస్తున్న తహశీల్ధార్ పి.రామారావు**

సబ్బవరం : కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా సబ్బవరం మండలం పరిధిలోని పలు శివాలయాలు భక్తులతో సందడితో శివనామ స్మరణతో కార్తీక శోభతో కిటకిటలాడాయి. మండలంలోని సబ్బవరం శివాలయం లోను గొర్లివానిపాలెం, ఉమారామలింగేశ్వర శివాలయంలోను, లింగాల తిరుగుడు లోని సోమలింగేశ్వర శివాలయంలోను, వంగలి సోమలింగేశ్వర శివాలయంలోను, ఇరువాడలోను, బీమలింగేశ్వర శివాలయం, దేవీపురంలో శ్రీ రాజరాజేశ్వర దేవి ఆలయంలో, పంచభూత లింగేశ్వర శివాలయం, సబ్బవరం సాయినగర్‌లో, శివ పంచాయన శివాలయంలోనూ ఉదయం 4 గంటల నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో శివుడిని దర్శించుకున్నారు. సబ్బవరం సాయినగర్‌లోను శివ పంచాయతన శివాలయంలో ఉదయం 5 గంటల నుండి శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తహశీల్ధార్ పైల రామారావు దంపతులు శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. పలు శివాలయాలలో మధ్యాహ్నం భారీ అన్నసమారాధనలు జరిగాయి.

అందరి సహాయ సహకారంతో

# పోలమాంబ ఉత్సవాలు విజయవతం



భీమునిపట్నం : భీమిలి మత్స్యకార ఆరాధ్యదైవం పోలమాంబ అమ్మవారి ఉత్సవాలు అందరి సహయ సహకారంతో జరిగాయని గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా.నూకరాజు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో సేవలు చేసిన వారిని కమిటీ సభ్యులు గ్రామాభివృద్ధి సేవాసంఘం ప్రధాన కార్యదర్శి గా ముప్పయి సంవత్సరాల గా సేవలు అందిస్తున్న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కండెక్టర్ అల్లిపల్లి. నరసింగరావుని సత్కరించారు.

అలాగే పండగకి ఆర్ధిక సహాయం చేసిన బుడ్డా నీలకంఠం 4రోజులు లైటింగ్ పెట్టిన రెడ్డి, పోలమాంబ దేవాలయం కమిటీ అధ్యక్షులు వాసుపల్లి ఎల్లాజీరావు,ఉత్సవాలకు ధన సహాయం చేసిన అల్లిపిల్లి వేణుబాబు,పుక్కిళ్ళ అమ్మోరు,అల్లిపిల్లి గురువలను, వచ్చిన భక్తులకు కనువిందు చేసి మందుగుండు సామాను తయారు చేసిన కొక్కిరి అప్పన్న,బాడిత బోయిన గంగాధర్, వాసుపల్లి లక్ష్మణరావు లను గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటానూకరాజు, వాసుపల్లి కొండబాబు, అల్లిపిల్లి నర్సింగరావు,బర్రి కొండ, అల్లిపిల్లి అప్పారావు, మట్టా కొండ,వాసుపల్లి దాసు,పైడిపల్లి నర్సింగరావు ఆద్వర్యం లో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# జీఎస్టీ సమస్యను తక్షణమే పరిష్కరించాలి



విశాఖపట్నం: దీర్ఘకాలంగా వున్న పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించి, జీఎస్టీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని జివియంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జివియంసి గాంధీవిగ్రహం దగ్గర కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు సోమవారం నాల్గవరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ టి.వీరారెడ్డి మాట్లాడుతూ దాదాపు 10 నుండి 16శాతం వరకు బిల్లులో జీఎస్టీ రికవరీ చేసి 12శాతం జీఎస్టీని కలిపి ఇస్తున్నారని దీనిమూలంగా అధిక శాతం పన్నులు కట్టి నష్టపోతున్నామన్నారు. జీఎస్టీ ఎలా అమలు చేయాలో తెలియక జివియంసి అధికారులు 9.5శాతం విత్‌హెల్డ్ పెట్టి పార్టు బిల్లులు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గొంప చంద్రమౌళి, వైస్ ప్రెసిడెంట్ ఆర్.సాధూరావు, జి.వీరభద్రరావు డి.నారాయణరెడ్డి, రాజాన వెంకటరావు, ఎస్.వరప్రసాద్, వి.సత్యన్నారాయణ, అప్పల మూర్తి, కె.శ్రీనివాసరావు, ఎ.రమేష్, వి.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పోలీసు సేవలకు శాల్యూట్ రైతన్న కోసం పంచ నదుల సంగమం

అద్భుత ఫలితాలు సాధించామని, దీనివల్ల ఉత్పాదకత 29 శాతం పెరిగిందని చెప్పారు. ప్రపంచం వినూత్న ఆవిష్కరణలవైపు చూస్తోందని, ఆర్టీజీఎస్ ద్వారా పారదర్శకత తెచ్చామని సీఎం అన్నారు. బోట్ రేసింగ్, ఎయిర్‌షోతో అమరావతి ఖ్యాతిని పెంచామని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అందరి దృష్టి అమరావతిపైనే ఉందని చెప్పారు. నవంబర్ చివరిలో, డిసెంబర్ మొదట్లో మళ్లీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. రబీలో సీమ, ప్రకాశం జిల్లాల్లో పంటల విస్తీర్ణం పెరిగిందని సంతోషం వ్యక్తంచేశారు. నాణ్యమైన పైర్లు, ఆరోగ్య జీవనానికి ఏపీ చిరునామా కావాలని ఆకాంక్షించారు. గోకులం, మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు గణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అన్ని జిల్లాల్లో ఆర్టీజీ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

## మీ బాధలే నా బాధలుగా..

చిట్టపులివలస క్రాస్ మీదుగా నడుకూరుకు చేరుకున్న జననేత జగనన్నకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం యాత్ర ప్రారంభించారు. అగ్రిగోల్డ్ బాధితులు జగన్ ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. సంస్థను నమ్మిన తాము ఎంతో మోసపోయామని, ఇప్పుడు ప్రభుత్వం కూడా అదే పని చేస్తోందని విపక్షనేత వద్ద మహిళలు మొర పెట్టుకున్నారు. అగ్రిగోల్డ్‌కు చెందిన విలువైన ఆస్తి హాయిల్యాండ్‌ను చౌకగా తన కుమారుడికి కట్టబెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆరోపించారు. జగన్ సీఎం అయితేనే తమకు న్యాయం జరుగుతుందని మహిళలు స్పష్టం చేశారు. తిత్లి తుపానుతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఏ రకంగానూ ఆదుకోలేదని నడుకూరులో జననేతను కలిసిన కౌలు రైతు బి.గౌరీశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను తాకిడికి నష్టపోయిన పొలం, వరి కంకులను విపక్షనేతకు చూపిన రైతులు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదని విచారం వ్యక్తం చేశారు. ఎలాగైనా ఆదుకోవాలని జననేతను రైతన్న వేడుకున్నారు. అక్కణ్నుంచి వీరఘట్టం చేరుకున్న జగన్, శివారులోని తాత్కాలిక శిబిరం వద్ద మధ్యాహ్న భోజనం కోసం ఆగారు. శిబిరం వద్ద జననేతను కలిసిన రాంప్రసాద్ దంపతులు తమ బాధ చెప్పుకున్నారు. టెక్కలిలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండో ఏడాది విద్యార్థి అయిన తమ కుమారుడు హర్షవర్ధన్ గత జూలై 24న నౌపాడ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై అనుమానాస్పద స్థితిలో చనిపోయి కనిపించాడని తెలిపారు. తమ కుమారుడిని హత్య చేసి రైల్వే ట్రాక్‌పై పడేశారని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా, పట్టించుకోకుండా పోలీసులు కేసు నీరు గార్చారని, హర్షవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా కేసు నమోదు చేశారని రాంప్రసాద్ దంపతులు ఆక్షేపించారు. ఈ కేసు విషయంలో జోక్యం చేసుకుని చనిపోయిన తమ కుమారుడికి న్యాయం చేయాలని, బాధ్యులకు తగిన శిక్ష పడేలా చేయాలని రాంప్రసాద్ దంపతులు విపక్షనేతను వేడుకున్నారు. వారి బాధను సావధానంగా విన్న జగన్, పార్టీ అధికారం చేపడితే.. ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని చెప్పారు. అంతకు ముందు దారి పొడవునా జననేతను కలిసి సమస్యలు చెప్పుకున్న వివిధ వర్గాల ప్రజలు, తమ బిడ్డలను ఆశీర్వదించమని కోరిన తల్లులు, సెల్ఫీల కోసం ఆరాట పడిన మహిళలు, విద్యార్థినిలు జగనన్నను చూసి ఆనందం తట్టుకోలేకపోయారు. జగన్‌తో కలిసి అడుగులు వేశామని రైతులు, మహిళలు, విద్యార్థులు సంబరపడిపోయారు. ఇంకా ఆయనకు స్వాగతం చెప్పేందుకు పలు చోట్ల బారులు తీరిన ప్రజలు కనిపించారు. జననేతతో కరచాలనం కోసం బస్సులు, ఇతర వాహనాల ప్రయాణికులు ఎగబడ్డారు. ప్రతీ ఒక్కరిని చిరునవ్వుతో పలకరిస్తూ యాత్రలో ముందుకు సాగారు జగన్.

## రైతు రాజ్యమే రామరాజ్యంగా..

కళ్యాణ్ మాట్లాడుతూ ఏళ్ళతరబడి అధికారాన్ని అనుభవిస్తూ వేల కోట్లలో అవినీతిని చేస్తే కేవలం నాలుగు సంవత్సరాల అనుభవం రాష్ట్ర ప్రజల కన్నీరు తుడిచిందని జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణం అవినీతికి పాల్పడిన ప్రజాప్రతినిధులను, ఏరిపారేస్తామని, పార్టీలో అవినీతికి తావులేదని, అవినీతి పునాదులను పెకలించేందుకే జనసేన పార్టీ పుట్టిందని, పూలందేవిలాంటి వ్యక్తి తన తప్పులను బహిరంగంగా సరిదిద్దుకొని ప్రజాసేవచేయడానికి వచ్చారని, అటువంటిది నేటి నాటి నాయకులు ప్రజా సేవ చేస్తూ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తున్నారని ఎద్దేవా చేసారు. కొత్తపేట నియోజక వర్గంలో పవిత్ర నదీతీరాలకు ఏటిగట్లు 120 కిలోమీటర్ల మేర ఉన్నా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు కాని వివిద రకాలుగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. తనకు నెహ్రూ అన్నా, ఇందిరాగాంధీ, అంబేద్కర్ అన్నా అపారమైన గౌరవమని వారి అడుగుజాడల్లో నడుస్తానన్నారు. అలాగే అమలాపురం డిఎస్పి ఎఎల్‌వి ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యాసాగర్‌ల ఆధ్వర్యంలో సిఐ లక్ష్మణరెడ్డి, 12 మంది ఎస్సైలు, 150 మంది పోలీసు సిబ్బందిలు పాల్గొన్ని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మేడా గురుదత్ ప్రసాద్, బండారు శ్రీనివాసు, బండి రాధమ్మ, యర్రా నాగబాబు, సంగీత సాయి గుణ రంజన్, బండారు బాబి, చిక్కం శివాజి నాయుజు, అంబటి కిషోర్, కంకటాల పవన్ మణికంత, నందం కాశి, తోట స్వామి, యల్లమిల్లి శ్రీనివాస్, నామాడి శివాజి, కొత్తపల్లి శ్రీనివాస్, నందం బాబు, అరవ ప్రసాద్, మద్దాల నాని తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా పార్టీలో జేడీ

ఏర్పాటు చేస్తారని అప్పట్లో ఆయన సన్నిహితులు పేర్కొన్నారు. సీబీఐ జేడీ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్న లక్ష్మీనారాయణ రైతు సమస్యలపై ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించారు. అలాగే జీరో బడ్జెట్, గ్రామ సచివాలయంపై, యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు.

ఆదివారం లోక్‌సత్తా అధినేత జేపీతో లక్ష్మీనారాయణ సమావేశమైన విషయం తెలిసిందే. అలాగే తాజా రాజకీయ పరిస్థితులపై సోమవారం మాజీ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లతో ఆయన చర్చలు జరిపారు. తర్వాత కొత్త పార్టీ పెట్టే ఆలోచనను లక్ష్మీనారాయణ విరమించుకున్నారు. చివరకు లోక్‌సత్తాలో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ.. అధికారమంటే ప్రజలను దోచుకోవడం కాదని, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పనిచేయాలన్నారు.

## సమస్యలు అధిగమించి అభివృద్ధివైపు..

పోటీ పడాలి అని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం అభివృద్ధి లోనూ, సంతోష సూచికలోనూ అందరికంటే ముందు ఉండాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. లక్ష్యాలు సాధించాలి అంటే 15 శాతం వృద్ధి సాధించాలి ప్రస్తుతం 11.22 శాతం వృద్ధి సాధించాం .పేపర్ లెస్ గవర్నమెంట్ అమలు చేస్తున్నాం. ప్రతి నెల ఫైల్స్ క్లియరెన్స్ పై ముఖ్యమంత్రి సమీక్ష ఉంటుంది. మంత్రులుగా ఫైల్స్ క్లియరెన్స్‌పై పోటీ పడి మరీ పనిచేస్తున్నాం రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించగలుగుతున్నాం. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా తిత్లీ తుఫాను వచ్చిన 25 రోజుల్లోనే సహాయక కార్యక్రమాలు పూర్తి చేసి, నష్ట పరిహారం కూడా చెల్లించాం . రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రాణ నష్టాన్ని కూడా తగ్గించగలిగాం ఇంటర్నెట్ ప్రజలకు ప్రాథమిక హక్కుగా మారబోతుంది. స్టార్ట్ అప్ రాష్ట్రంగా ప్రయాణం ప్రారంభించాం. రాష్ట్ర ప్రయాణం మొదలు అయ్యినప్పుడు అంతగా ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేవు. ఇప్పుడు ప్రతీ ఇంటికి ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నాం. ఫైబర్ గ్రిడ్ ద్వారా 149 రూపాయిలకు ఇంటర్నెట్, వైఫై, టెలివిజన్ అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రీన్ ఫీల్డ్ రాజధాని అమరావతి నిర్మిస్తున్నాం. అధునాతన టెక్నాలజీల అభివృద్ధి అమరావతిలో జరగబోతుంది. రాజధాని నిర్మాణం కోసం 40 వేల కోట్లు ఖర్చు అవుతుంది.. కియా కంపెనీ పనుల ప్రారంభం నుండి మొదటి కారు ప్రొడక్షన్ కేవలం 15 నెలల్లో జరగబోతుంది ఫాక్స్ కాన్ ,సెల్ కాన్, డిక్సన్,కార్బన్ లాంటి ఎలక్ట్రానిక్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు ప్రారంభించాయి టీసీఎల్,రిలయన్స్ జియో,ఫ్లెక్స్ ట్రానిక్స్ లాంటి కంపెనీలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు ప్రారంభించబోతున్నాయి .కేవలం నాలుగేళ్లలోనే ఎంతో అభివృద్ధి సాదించగలిగాం. రాష్ట్రంలో పునరుత్పాదక శక్తి ని అభివృద్ధి చేస్తున్నాం కర్నూలు లో అతి పెద్ద సోలార్ పార్క్ ఏర్పాటు చేసాం . దేశంలో విద్యుత్ చార్జీలు పెంచబోము అని ప్రకటించిన ఒకే ఒక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిక్ వాహనాలను పెద్ద ఎత్తున వినియోగించబోతున్నాం.

కేవలం తొమ్మిది నెలల్లోనే ..

నదుల అనుసంధానం చేసి చూపించాం గోదావరి,కృష్ణా నదుల అనుసంధానం పూర్తి చేసాం మరిన్ని నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రం లో నీటి కొరత లేకుండా చేయబోతున్నాం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నెంబర్ ఒన్ గా ఉన్నాం 21 రోజుల్లోనే కంపనీల ఏర్పాటుకు కావాల్సిన అన్ని అనుమతులు కేటాయిస్తున్నాం వర్షపాతం తక్కువ ఉన్నా వ్యవసాయ రంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నాం 2016 లో 28.5 శాతం తక్కువ వర్షపాతం ఉన్నా 14 శాతం వృద్ధి సాధించాం 2017లో 13.6 శాతం తక్కువ వర్షపాతం ఉన్నా 25.6 శాతం వృద్ధి సాధించాం ఆంధ్రప్రదేశ్ లో ప్రకృతి సేద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాం గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతుంది గ్రామాల్లో మౌలికవసతులు కల్పించడం దగ్గర ఉండి రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు వరకూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం.

వైజాగ్ - చెన్నై కారిడార్, చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్లని వినియోగించుకుని పారిశ్రామిక అభివృద్ధి సాధించాలి అని లక్ష్యంతో పనిచేస్తున్నాం ఎయిర్ పోర్టులను,పోర్టులను అభివృద్ధి చేస్తున్నాం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అనేక అవకాశాలు ఉన్నాయి విద్య,మహిళా సాధికారత వలన సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది కొన్ని రంగాలకు మాత్రమే మహిళలను పరిమితం చెయ్యకుండా అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించాలి. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది గ్రామ స్థాయిలో మహిళలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పట్లోనే డ్వాక్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు గ్రామాల్లో పేదరకం లేకుండా చేసేందుకు వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రత్యేక రాయితీలు,మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్సు ఏర్పాటు చేస్తున్నాం . మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి కి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తాం.



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 10వ వార్డులో పూలమాల వేసి నివాళులు అర్పించిన తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోణి శివరామకృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడిపాటి విక్టర్, వార్డు అధ్యక్షుడు కెల్లా సత్యనారాయణ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు మేళా ఏర్పాటు చేయాలి

## కలెక్టర్‌కు వినతిపత్రమిచ్చిన జర్నలిస్టులు



విశాఖపట్నం : విశాఖ జిల్లాలో జర్నలిస్టులకు రేషన్‌కార్డులు మేళా ఏర్పాటు చేయాలని వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం కార్యవర్గం సోమవారం ఉదయం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందచేసింది. ఈ మేరకు పోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్ దుర్గారావు, ఉపాధ్యక్షులు నాగరాజ్ పట్నాయక్ లుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టన త్రీ బెడ్‌రూం హౌసింగ్‌తో పాటు అన్ని ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డులు తప్పనిసరి చేసిన నేపథ్యంలో వెంటనే జర్నలిస్టులకు ప్రత్యేకంగా రేషన్ కార్డు మేళా ఏర్పాటు చేయాలని కోరారు.. గతంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం రేషన్ కార్డు మేళా ఏర్పాటు చేసినప్పటికి తక్కువ సమయంళో ఎక్కువ మంది జర్నలిస్టుల రేషన్‌కార్డులు పొందలేక పోయారన్నారు.

మరోసారి అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కమార్ సానుకూలంతా స్పందించారు. మేళా ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# శబరిమల ఆలయ సాంప్రదాయాలను కాపాడాలి



విశాఖపట్నం: శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలోకి మహిళలకు ప్రవేశాన్ని కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు స్పందిస్తూ అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం విశాఖ నగర శాఖ మరియు ది విశాఖ శ్రీధర్మశాస్తా అన్నదాన ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ''సేవ్ శబరిమల'' అనే అంశంపై భారీస్థాయిలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్ర జి.వి.ఎం.సి మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై మద్దిలపాలెం సిఎంఆర్ సెంట్రల్ తెలుగుతల్లి విగ్రహం దగ్గర ముగిసింది. సంస్థ అధ్యక్షుడు ఆదాల వేణుగోపాలరెడ్డి గురుస్వామి ప్రసంగిస్తూ శబరిమల ఆలయానికి సంబంధించి కొన్ని కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను కాపాడవలసిన అవసరం ప్రతీ ఒక్కరికి ఉందని తెలిపారు. సంస్థ కార్యదర్శి జి.వి. వసంతరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు ఆలయంలోకి మహిళలకు ప్రవేశం కల్పించవచ్చని తీర్పును ఇవ్వటం సనాతన సాంప్రదాయాలకు విరుద్ధమే కాక విచారకరమని పేర్కొన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు డి.వి.ఎన్.మూర్తి మాట్లాడుతూ శబరిమల ఆలయానికి వెళ్లే ప్రతి భక్తుడు ఆలయ సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అఖిల భారత అయ్యప్పసేవా సంఘం విశాఖ జిల్లా శాఖ, విశాఖ శ్రీధర్మ శాస్త్ర అన్నదాన చారిటబుల్ ట్రస్ట్, వాటి అనుబంధ శాఖలు మరియు విశాఖ నగరానికి చెందిన వివిధ అయ్యప్ప పీఠాల గురుస్వాములు వారి ప్రతినిధులు, మహిళలు విశాఖ నగరానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యులు వందలాదిమంది పాల్గొన్నారు. అయ్యప్ప శరణుఘోషతో శోభాయాత్ర మారుమోగింది.

శోభాయాత్రలో కార్యదర్శి జి.వి.వసంతరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఎం.మోహన్‌రావు, నగర శాఖ సభ్యులు, నగర శాఖకు చెందిన ఉప శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే ప్రజాస్వామ్య దేశం భారత్



విశాఖపట్నం: ప్రపంచం లోనే ప్రజాస్వామ్య దేశం భారత్ అని ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టోఫర్ తిలక్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నగర కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్రిష్టోఫర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఏదేశంలో కూడా లేని ప్రజాస్వామ్యం భారతదేశంలో పరిడవిల్లుతోందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, దేశ అభివృద్ధికి కాంక్షిస్తూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. నాడు రాజ్యాంగం రచించడం వలన దేశ ప్రజలు ప్రాథమిక హక్కుల ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం రచన నాటి కాంగ్రెస్ హయాంలో జరగడం ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో లీగల్ సెల్ చైర్మన్ వజ్జిపర్తి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ జగ్గుపల్లి అప్పలరాజు, న్యాయవాదులు పొట్నూరు శ్రీనివాస్, అనంత క్రిష్టమూర్తి, చింతపల్లి ఆనంద్, కేపీ శివకుమార్, క్రిష్ణ, సత్యనారాయణ, శేఖర్, శ్రీహరి, సుబ్బారెడ్డి, మన్మధరావు, కాంగ్రెస్ నాయకులు కంటుముచ్చు తాతారావు, గుత్తుల శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు షాపులు దగ్ధం

భీమునిపట్నం : భీమిలి మండలం చేపలుప్పాడ పంచాయతీ చిన్న ఉప్పాడ లో రెండు షాపులు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలి పోయాయి.బీచ్ రోడ్ లో రోడ్ ప్రక్కన వున్న దౌలపల్లి.ఎల్లారావు ఫాస్ట్ ఫుడ్ షాపు లో షార్ట్ సర్క్యూట్ వల్ల షాపు లో మంటలు వచ్చాయి. ఆ మంటలు ప్రక్కనే వున్న సైకిల్ షాప్ కి వ్యాపించాయి ఐ.ఎన్.ఎస్ కళింగ ఫైర్ సిబ్బందికి తెలపడం మూడు ఫైర్ వేన్ లు చిట్టివలస ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. దౌలపల్లి.ఎల్లారావు షాపు లో సుమారు మూడు లక్షలు విలువల చేసే సామానులు కాలి పోయాయి, అలాగే సైకిల్ షాప్ వడ్డాది ఎల్లాజీ వి సైకిల్ ఇంటిలో ఉన్న మూడు లక్షలు విలువ గలిగిన సామానులు కాలి పోయాయని బాదితులు తెలిపారు.వి.ఆర్ ఓ, సర్పంచ్, టి.పి.నాయుకులు కారి అప్పారావు, ఆర్.ఐ. వెంకటేష్ వివరాలు తీసుకున్నారు.

# రెవెన్యూ పార్కులో గీతం ఎన్ఎస్ఎస్ స్వచ్ఛభారత్




సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) మరియు గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సి.ఎస్.ఇ) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కైలాసగిరి సమీపంలో విశాలాక్షి నగర్ రెవిన్యూ పార్క్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 120 మందికి పైగా విద్యార్థులు ఆదివారం ఈ కార్యక్రమంలో పాల్గొని రెవిన్యూ పార్క్ పరిసరాలను శుభ్రం చేశారు. పార్కులో వ్యర్థాలను తొలగించి మొక్కలకు నీరు అందే విధంగా పాదులు సరి చేయడంతో పాటు సందర్శకులకు పరిశుభ్రత పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె. తమ్మిరెడ్డి, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వి.స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రం ఆఫీసర్ ఎస్.కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం మార్కెట్ సెంటర్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సింహాచలం: 72 వ వార్డు పరిధి సింహాచలం మార్కెట్ మెయిన్ రోడ్డు సెంటర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 72వ వార్డు అధ్యక్షుడు పి వీ నరసింహం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యిందియ టీడీపీ జాతీయ అధ్యక్షుడు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకొన్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే పార్టీ తరుపున 2 లక్షల రూపాయలు ఇన్సూరెన్సు బీమా మొత్తం మృతుని కుటుంబానికి అందుతుందని, సాధారణ మరణానికి పార్టీ కార్యకర్తల సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందుతుందని కనుక ప్రతీ వక్కరు క్రొత్త సభ్యత్వ నమోదు. పాతవాళ్ళు రెన్యూవల్స్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు లంక సత్తిబాబు, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి బాబు, రౌతు రాంబాబు, లండ శ్రీను, కర్రి పైడిరాజు, దొంతల సంతోశ్, గండ్రెడ్డి వెంకటరమణ, కంచుబోయిన సింహాద్రి, లొడగల వరలక్ష్మి, మజ్జి అప్పలనాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశాఖలో ల్యాండ్ పూలింగ్ భూ దందా నిలుపుదల చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ భూ దురాక్రమణాన్ని ఖండించిన భూ సదస్సు




విశాఖపట్నం: విశాఖ జిల్లా భీమిలి, ఆనందపురం, పరవాడ, సబ్బవరం, పెందుర్తి, గాజువాక, చినగదిలి మండలాల్లో ల్యాండ్ పూలింగ్ పేరుతో భూసేకరణ చేయడాన్ని నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆదివారం పౌరగ్రంథాలయంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల సదస్సు జరిగింది. తక్షణమే పేదలు, దళితుల నుండి ల్యాండ్ పూలింగ్ పేర అక్రమ భూ సేకరణ రద్దుచేయాలని సదస్సు డిమాండ్ చేసింది. అన్ని గ్రామాలు పర్యటించి ల్యాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు తీర్మానించాయి.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి కే లోకనాథం మట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ పేరుతో భూములను సేకరిస్తున్నారు. వీటికి అర్బన్ ఎగ్లామిరేషన్ పేరుతో కొంత మందికి పట్టాలు ఇచ్చి, మరికొంత మందికి పట్టాలివ్వలేదు. ఫలితంగా పట్టాలు లేవని, ఇవి ప్రభుత్వ భూములని అధికారులు రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారని విమర్శించారు.

సిపిఐ నగర కార్యవర్గ సభ్యుడు డి మార్కండేయులు మట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవల్ఫ్‌మెంట్ (ఎం) పేరుతో 2013 భూసేకరణ చట్టంకు వ్యతిరేకంగా ల్యాండ్ పూలింగ్ పేర జీవోలను చట్టవిరద్ధుంగా విడుదల చేశారు. ఇదే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏడుగురు జడ్జీలు మేకల పాండు వెర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం కేసులో ఇచ్చిన తీర్పు నేటికీ శిరోధార్యం. ఆఫ్ జిల్లా కన్వీనర్ ఎం సీతల్ మట్లాడుతూ ల్యాండ్ ఫూలింగ్‌కు సంబంధించి గ్రామాల్లో అత్యధిక మంది షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారి భూములున్నాయి. ఈ భూముల సేకరణ చట్ట వ్యతిరేకం.

లోక్‌సత్తా జిల్లా కన్వీనర్ ఎఇఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అమరావతిలో ఇంత ధారుణంగా పేదల భూములను చంద్రబాబు ప్రభుత్వం దోచుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎపి రైతు సంఘం నాయకుడు గండి నాయిని బాబు అధ్యక్షత వహించారు, సిపిఐ (ఎం), సిపిఐ, లోక్‌సత్తా, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఏర్పాటు



ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఎస్సీ, ఎస్టీ, బీసీ'సి' ఉపాధ్యాయసంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. తెలుగు విభాగం సమావేశ మందిరంలో శనివారం సాయం కాలం ఆచార్య ఎమ్. వి.ఆర్.రాజు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నికుంది. అధ్యక్షునిగా సాంఘిక సేవా విభాగం ఆచార్యులు పి. అర్జున్, ఉపాధ్యక్షునిగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు ఆర్.మధుసుదన్, కార్యదర్శిగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు కె. నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా మెరైన్ బయాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ కె. రమేష్, కోశాధికారిగా యుజిసి హెచ్‌ఆర్‌డిసి ఉపసంచాలకులు ఆచార్య ఎన్.ఎ.డి. పాల్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ సిహెచ్. ఆశాఇమ్మానియేల్, ఇనార్గానిక్ కెమిస్ట్రీ విభాగం అధ్యాపకుడు డాక్టర్ టి.సిద్ధయ్య, ఉమెన్ స్టడీస్ విభాగం రిసెర్చ్ అసోసియేట్ డాక్టర్ టి. సాంబశివరావు ఎన్నికయ్యారు. ఎన్నికయిన నూతన కార్యవర్గం ఉపకులపతి ఆచార్య జి. నాగేశ్వరరావుని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంఘం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని వీసీ కోరారు. ఏయూ ఎస్సీ,ఎస్టీ,బీసీ'సి' ఉపాధ్యాయసంఘానికి కార్యాలయ భవనం కేటాయిస్తామని వీసీ హామీ ఇచ్చారు.

# చెరకు రైతుల్లో క్రషింగ్ ఆందోళన ..

**- ఆర్థిక ఇబ్బందుల్లో గోవాడ షుగర్స్ - అమలుకాని ఎమ్మెల్యే హామీ .. - సహకార రంగంపై సర్కారు చిన్నచూపు**




చోడవరం : సహకార రంగంలో రాష్ట్రంలో నడుస్తున్న అన్ని చక్కెర మిల్లుల కంటె లాభాల బాటలో నడుస్తున్న గోవాడ చక్కెర కర్మాగారంలో క్రషింగ్ సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ అటు రైతాంగంలోను, ఇటు యాజమాన్యంలోను ఆందోళనలు మొదలయ్యాయి. సభ్యరైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించని యాజమాన్యం పంచదార ధర బాగాలేదు అనే సాకుతో తప్పించుకుంటోంది. విద్యుత్తు, బేగాస్, మొలాసిస్ వంటి నిల్వ, అమ్మకాలపై మహాజన సభలో సరియైన లెక్కలు చూపని యాజమాన్యం ఫ్యాక్టరీలో నిత్యం నష్టాలనే చెబుతోందని చెరకు రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో పాలకవర్గం, యాజమాన్యం చేసిన అవినీతి కారణంగా గోవాడ షగర్స్‌లో కోట్లాది రూపాయిలు నష్టం వచ్చింది. సహకార చక్కెర రైతుల సొమ్మును అన్యాయంగా కాజేసిన పాలకవర్గం, యాజమాన్యంపైన కఠిన చర్యలు తీసుకోవడంలోను వారి నుండి అవినీతి సొమ్ము రికవరీ చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలో సుమారు 240 గ్రామాల్లో లక్షమందికి పైగా కార్మికులు, కర్షకులు గోవాడ చక్కెర కర్మాగారంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2017-18 సీజన్‌లో 5 లక్షల 50 వేల టన్నుల క్రషింగ్ లక్ష్యంతో ఫ్యాక్టరీ ఎం.డి, ఛైర్మన్లు 2017 డిశెంబరు మొదటి వారంలో చెరకు గానుగాట ప్రారంభించారు. 9.75 శాతం యావరేజి రికవరీతో 4 లక్షల 31 వేల 333.054 టన్నుల చెరకు గానుగాడగా, 4 లక్షల 21 వేల 850 క్వింటాళ్ల పంచదార దిగుబడి, కో-జనరేషన్ ద్వారా కోటి 27 లక్షల 91 వేల 100 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసారు. ఈ యేడాది 2018-19 క్రషింగ్ సీజన్‌కుగాను 4.70 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంగా డిశెంబరు మొదటివారంలో క్రషింగ్ ప్రారంభించనున్నట్లు ఫ్యాక్టరీ ఎం.డి. తెలియజేసారు.

చెరకుకు మద్దతు ధర లేకపోవడంతో అధిక శాతం మంది రైతాంగం చెరకు సేద్యానికి దూరమవుతున్నారని ఏ.పి చెరకు రైతు సంఘం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఏ యేడాదికా యేడాది రైతాంగం చెరకు సాగు తగ్గిస్తున్నారు. దీనికి తోడు చెరకు దిగుబడి అంతంతమాత్రంగానే ఉంటోంది. ఎరువుల ధరలు, పెట్టుబడులు పెరగుతుండటం, ఆర్థిక ఇబ్బందులు, గిట్టుబాటు ధరలు రాకపోవడంతో సగటు రైతాంగం వ్యవసాయం చేయలేక చేతులెత్తేస్తున్నారు. దీంతో రైతన్నలు కూలీలుగా మారి పట్టణాలకు వలసలు పోతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త వంగడాలను సరఫరా చేయడం, గిట్టుబాటు ధర కల్పించడం వంటి చర్యలు ఫ్యాక్టరీ యాజమాన్యాలు చేపట్టకపోతే మనుగడ సాధ్యం కాదని ఏ.పి.చెరకు రైతు కన్వీనర్ వేచలపు వెంకటరమణ(కాసుబాబు), ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

చెరకు దిగుబడులు తగ్గడం, సకాలంలో వర్షాలు కురవకపోవడం, కొత్త వంగడాలు లేకపోవడం, ఎక్కువగా తెగుళ్ల ఆశించడం, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి కారణాలు చెరకు దిగుబడులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధర కల్పించే విదంగా ఫ్యాక్టరీ యాజమాన్యాలు, జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఫ్యాక్టరీ నుండి నాణ్యమైన చెరకు విత్తనం సరఫరా చేసి, వివిధ రకాల ప్రోత్సాహకాలతో రైతాంగాన్ని చెరకు సాగువైపు మళ్లించాల్సి ఉందని అన్నదాతలు చెబుతున్నారు. యాజమాన్యం కృషి చేస్తే తప్ప ఫ్యాక్టరీ అనుకున్న స్థాయిలో క్రషింగ్ లక్ష్యాలను చేరుకోలేదని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, సభ్య రైతులు చెబుతున్నారు.



# విజయభాను

సంపాదకీయం

## బాధితులకు న్యాయం

1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం సిక్కులపై జరిగిన దాడుల కేసులో ఢిల్లీ న్యాయస్థానం ఒకరికి మరణ శిక్ష, మరొకరికి జీవిత ఖైదు విధించడంతో ఆలస్యంగానైనా బాధితులకు ఊరట కలిగించినట్టయింది. గతంలో ఆధారాల్లేవనే కారణంతో మూసివేసిన ఈ కేసును 2014లో మోదీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మళ్ళా దర్యాప్తు చేసిన మీదట ఈ శిక్ష పడటం విశేషం.1984 నవంబర్ 1వ తేదీన ఢిల్లీ దక్షిణ ప్రాంతంలోని మహిపాల్‌పూర్‌లో దాదాపు వెయ్యి మందితో కూడిన గుంపులు ఇనుప సలాకలు, కట్టెలు, హాకీ స్టిక్‌లు పట్టుకొని దాడిచేసిన ఘటనలో మంగళవారం తాజా తీర్పు వెలువడ్డది. దుండగులు దుకాణాలను లూటీ చేయడంతో పాటు ఒక ఇంటిలోకి ప్రవేశించి పై అంతుస్తు నుంచి సిక్కులను కిందకు విసిరేశారు. దీంతో ఇద్దరు సిక్కులు ప్రాణాలు కోల్పోయారు. దాడి చేసిన గుంపులోని యశ్‌పాల్ సింగ్, నరేశ్ సెహ్రావత్ అనే ఇద్దరికి న్యాయస్థానం శిక్ష విధించింది. 1984లో నాటి ప్రధాని ఇందిర హత్యానంతరం సిక్కులపై భారీ ఎత్తున జరిగిన దాడుల్లో మూడువేల మందికి పైగా హతులయ్యారు. దేశవ్యాప్తంగా దాడులు సాగినప్పటికీ, ఢిల్లీలో ఎక్కువగా జరిగాయి. అమాయక సిక్కు కుటుంబాలపై ఈ దాడులు సాగుతున్నప్పుడు పోలీసులు పట్టీపట్టనట్టు ఉండటమో, దుండగులతో కుమ్మక్కై సహకరించడమో జరిగిందనే ఆరోపణలు న్నాయి. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గూండాలతో కలిసి దాడులు సాగించారనే అభిప్రాయం కూడా బలంగా ఉన్నది. ప్రత్యేకించి సజ్జన్ కుమార్, జగదీశ్ టైట్లర్ అనే ఇద్దరు కాంగ్రెస్ ప్రముఖులపై తీవ్రమైన ఆరోపణలున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, చాలాకాలంగా వీరికి కాంగ్రెస్ పార్టీ పదవులు కట్టబెట్టడం కూడా విమర్శలకు గురైంది. ఒక పెద్ద చెట్టు కూలిపోతే భూమి కంపిస్తుందని ఈ ఘటనలపై రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించడం కూడా వివాదాస్పదమైంది. సిక్కులపై దాడి కేసులో శిక్ష పడటం ఇది మొదటిసారి కాదు. సిక్కులపై ఘోరమైన రీతిలో దాడులుచేసి, త్రిలోక్‌పురి నరహంతకుడుగా పేరొందిన కిశోరీలాల్‌కు 1996లో మరణ శిక్షపడ్డది. ఆ తర్వా త అది జీవిత ఖైదుగా మారింది. కానీ ఈ హత్యాకాండ భారీ ఎత్తున సాగి మూడు దశాబ్దాలు దాటినప్పటికీ, చిత్తశుద్ధితో దర్యాప్తు జరిపి దోషులకు శిక్ష విధింపచేయకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా మారింది. జస్టిస్ రంగనాథ్ మిశ్రా నేతృత్వంలో ఒకటి, జస్టిస్ జి.టి.నానావతి ఆధ్వర్యంలో మరొకటి రెండు కమిషన్ల ఏర్పాటు జరిగింది. ఈ అల్లర్లపై వివిధ కోణాల్లో దర్యాప్తునకు పలు కమిటీలు ఏర్పాటయ్యాయి. కానీ అన్ని నియమించడమే కానీ, ఏమీ తేలలేదు. కానీ మూడు దశాబ్దాలు దాటినా దోషులకు శిక్ష పడలే దు. మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015లో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే సిట్ దర్యాప్తు న్యాయస్థానం పర్యవేక్షణలో జరుగాలని ఢిల్లీ గురుద్వారా నిర్వహణ కమిటీ సభ్యుడు 2016లో సుప్రీంకోర్టును కోరారు. దీంతో దర్యాప్తు న్యాయస్థానం ముం దుకుచేరింది. 293 కేసులను పరిశీలించి 199 కేసులను మూసివేసినట్టు, మిగతా వాటిలో 59 కేసులపై దర్యాప్తు ప్రారంభించినట్టు సిట్ సుప్రీంకోర్టుకు నివేదించింది. 199 కేసులను మూసివేశారని విన్న సుప్రీంకోర్టు వెంటనే వాటి పరిశీలనకు ఇద్దరు న్యాయమూర్తులతో పర్యవేక్షక కమిటీని నియమించింది. 42 ఇతర మూసివేసిన అంశాలను కూడా పరిశీలించమని అప్పగించింది. 186 కేసులపై తదుపరి దర్యాప్తు చేయలేదని తెలుసుకున్న న్యాయస్థానం మరో దర్యాప్తు బృందాన్ని నియమించింది. అయితే పాత దర్యాప్తు బృందం కూడా తన పని సాగించవచ్చున ని స్పష్టం చేసింది. ఈ పర్యవసానంగానే తాజా తీర్పులో ఇద్దరు దోషులకు శిక్ష పడ్డది. 1984 దాడుల్లో 3, 325 మంది సిక్కులు మరణించారని అధికారిక అంచనా. వీరిలో 2, 733 మంది ఢిల్లీలోనే హతులయ్యారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో దోషులను నిర్ధారించి శిక్షించడానికి ఎక్కువ సమయం పట్టడం సాధారణం. మూకదాడులు సాగినప్పుడు, ఒక్కోసారి అందరిని గుర్తించి పట్టుకోవడం సాధ్యం కాకపోవచ్చు. ఇంత పెద్ద ఎత్తున దాడులు సాగినప్పుడు వీరిని రెచ్చగొట్టిన వారిని, ముందుండి నడిపించిన వారిని గుర్తించడం కష్టమేమీ కాదు. కానీ మొత్తం వ్యవహారం గమనిస్తే ఇంతకాలం పరిపాలించిన కాంగ్రెస్ పెద్దలు దోషులను పట్టుకోవడానికి చిత్తశుద్ధితో యత్నించలేదని తెలుస్తున్నది. నిజాయితీగా దర్యాప్తు సాగితే పలువురు కాం గ్రెస్ నేతలే నిందితులుగా తేలుతారనే అభిప్రాయం ఉన్నది. తాజాగా ఇరువురు దోషులకు శిక్ష పడిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంతకాలం నిందితులను వెనుకేసుకువచ్చిన తీరుపై బీజేపీ విమర్శలు కురిపించింది.

## ఘనంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి జన్మదిన వేడుకలు



రావులపాలెం : కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి జన్మదిన వేడుకలు గోపాలపురంలో తన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. సోమవారం మండల పరిధి గోపాలపురంలో శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి తన పుట్టిన రోజు వేడుకలు అభిమానులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి తన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గొలుగూరి మునిరెడ్డి, దొమ్మేటి అర్జునరావు, శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే బంధువర్గం, నియోజక వర్గంలోని పోలీసు సిబ్బంది, దేవాదాయ సిబ్బంది, ఎమ్‌పిడిఓలు, రెవిన్యూ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, ఇరిగేషన్, అంగన్ వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోరాటమే దళిత సాహిత్య లక్ష్యం



యానాం : సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న సమాజిక అసమానతలపై పోరాటాలు స్ఫూర్తిని వివరించేదే దళిత సాహిత్యమని పలువురు కవులు, సాహితీవేత్తలు అన్నారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లోని మునిసిపల్ కల్యాణ మండపంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల అంబేద్కర్ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో దళిత సాహిత్య సదస్సు, కవిసమ్మేళనం నిర్వహించారు. భారత రాజ్యాంగ పరిషత్‌లో రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 165 డిగ్రీల పట్టభద్రుల విశ్రాంత అడిషనల్ డైరెక్టర్, ఆప్ దూరదర్శన్ డాక్టర్ పట్నాల సుధాకర్ రచించిన అంబేద్కర్ చరిత్రను ఎస్సీ కమిషన్ సభ్యుడు కె. రాములు ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత సాహిత్య అకాడమీ ప్రతినిధి విష్ణుమూర్తి, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు కె. శిఖామణి, సాహిత్యవేత్త కె. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రవణ్‌ను కలిసిన ప్రశాంతి విద్యాసంస్థల అధినేత



అచ్యుతాపురం :రాష్ట్ర గిరిజన శాఖ మరియు ప్రాథమిక ఆరోగ్యశాఖ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ ను ప్రశాంతి విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ సోమవారం విశాఖలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందలు తెలిపారు. కాగా మంత్రి శ్రవణ్ కుమార్, ప్రశాంతి విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ ఐఐటి వారణాసిలో కలిసి చదువుకున్నారు .

## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తులు

యానాం : స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 6, 9 తరగతులలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నవోదయ ప్రిన్సిపాల్ ఎం. అనూరాధ తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీన ఉదయం 11 గంటల 30 ని.లకు యానాంలోని పలు సెంటర్లలో 6వ తరగతి ప్రవేశానికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థి యానాంలోని గుర్తింపు పొందిన పాఠశాలలో 2018-19 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదివి ఉండాలన్నారు. స్థానికంగా జన్మించి ఉండాలన్నారు. 9వ తరగతిలో ప్రవేశానికి 2019 ఫిబ్రవరి 2వ తేదీన ఖాళీగా ఉన్న 26 సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. యానాంలో గుర్తింపు పొందిన పాఠశాలలో 2018-19 విద్యా సంవత్సరంలో 8వ తరగతి పాసై ఉండాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 30వ తేదీలోగా జవహర్ నవోదయ విద్యాలయంలో అందజేయాలన్నారు.

## డిసెంబర్ 16న రెల్లి కులస్తుల ఆనందాల ఆహ్లాద పిక్నిక్



విశాఖపట్నం : రెల్లి కుల స్తులు నిత్యం ఎంతో శ్రమిస్తూ తీరిక లేకుండా వివిధ పనుల తో జీవనం గడుపుతూ ఉంటారు కాబట్టి ఈ రెల్లి కులస్తుల మధ్య ఆత్మీయతా అనురాగాలను ఉల్లాసాన్ని మరింత పెంపొందించేందుకు డిసెంబర్ 16న ఆదివారం కైలాసగిరి ప్రాంతము లో పిక్నిక్ ను ఏర్పాటు చేయడం జరిగినదని చిన్న వాల్తేరు లోని రెల్లి వీధి గ్రామ సంఘ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. చెన్న గౌరీ శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ఈ ఉచిత పిక్నిక్ ను ఏర్పాటు చేస్తున్నామని సంఘ కుల పెద్దలు చెన్నా దాసు, కుప్పిలి నారాయణరావు లు పేర్కొన్నారు. ఈ యొక్క పిక్నిక్ కు ఎటువంటి డబ్బులు చెల్లించనవసరం లేదని పూర్తిగా ఉచితమని, కేవలం కుటుంబ సభ్యులతో, బంధుమిత్ర సపరివారం తో ఉల్లాసంగా గడపాలనే కోరిక ఉంటే చాలునని ఈ పిక్నిక్ కు హాజరు కావొచ్చని సంఘ వైస్ ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ ఆకుల గోవిందరావు లు పేర్కొన్నారు. రెల్లి కులస్తుల ఆనందమే తమ సంఘం యొక్క మూల సిద్ధాంతమని సంఘ సభ్యులు సాయి, ఆకుల చంద్రశేఖర్, గురుమూర్తి, టి. రాజా, చెన్నా రాజు, నీలపు మోహన్, వైయస్ రాజు, మోహన్, ఆకుల రాజా, చెన్న నాగరాజు యన్.రామకృష్ణ లు పేర్కొన్నారు. పిక్నిక్ లో భాగంగా ఆటల, పాటల, డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించడం జరుగుతుందని, 18 వ వార్డు సోషల్ వర్కర్ కోన చిన్న రావు, సంఘ సభ్యులు పేర్కొన్నారు.



పోలీసు డిపార్ట్‌మెంట్ భవన నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన చేసిన హెూంశాఖ మంత్రి చినరాజప్ప, మంత్రి శ్రవణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, సీపీ లడ్డా, తదితరులు

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



భీముని పట్టణము : హైదరాబాద్ లో ఉన్న ఆంధ్ర చైతన్య పార్టీ (ఏసీపీ ) మద్దతుదారులను కలిసి పార్టీ ని బలోపేతం చేసే దిశగా వారిని చైతన్య పరచి రాబోయే ఎన్నికలలో ఏసీపీ తరపున పోటీచేయబోయే అభ్యర్థులకు సహకరించ వలసిందిగా కోరారు అలాగే ఎవరికైనా పోటీచేసే ఆలోచన ఉంటే వచ్చే ఎన్నికలలో పోటీ చేయవలసిందిగా కోరడమైనది. ఇందులో పార్టీ అధ్యక్షులు కంటుభుక్త రామానాయుడు , కొప్పల రామకృష్ణ పి . భాను ,ఏన్. జగన్ తదితరులు పాల్గొన్నారు.

## హరహర మహాదేవ శంభోశంకర..

### 3వ సోమవారం ప్రత్యేక పూజలు



పరవాడ : పవిత్ర కార్తీక మాస తృతీయ సోమవారం సందర్భంగా ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ దంపతులు శీరంశెట్టివానిపాలం గ్రామంలో ఉమా సమేత పంచముఖేశ్వర నంది(స్వయంభూ) దేవాలయం, స్థానిక ఆంజనేయ స్వామి, మడకపాలెం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన పరవాడ, తాడి తథితర ప్రాంతాల్లోగల శివాలయాలు భక్తులతో కిక్కిరించుకుపోయాయి. భక్తులు వేకువజామునుండే శివాలయాలుకు వేళ్ళి ప్రత్యేక పూజలుచేసారు.

## సత్యదేవున్ని దర్శించిన ప్రముఖులు









అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని పలువురు ప్రముఖులు ఆదివారం శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరిలో ముఖ్యంగా ప్రముఖ సినీ హీరో సుమన్,సినీ నటుడు గౌతంరాజు శ్రీ స్వామివార్ని దర్శించారు.వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర,పిఆర్వో తులా.రాముడు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆయనకు వేదపండితులు వేదాశీస్సులు అందజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

అలాగే తూ.గో.జిల్లా ఎస్పీ విశాల్ గున్ని మరియు హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ మల్లికార్జునరావు,ధవళేశ్వరం ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.కృష్ణారావులు కుటుంబ సమేతముగాశ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి వేదాశీస్సులు అందజేశారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆమోదం పొందిన దినోత్సవం సందర్భంగా స్థానిక దళిత నాయకులు మరియు జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంబేద్కర్ మేధస్సు మరియు అయన భారతదేశానికి దశను,దిశను ఏర్పాటు చేసారని కొనియాడారు.అలాగే అణగారిన జాతుల హక్కులను కల్పించి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని వక్తలు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కుమార్ రాజా,రాజాల.చిట్టిబాబు,సరమర్ల.మధుబాబు, రాయి. శ్రీనివాసరావు, గుల్లా.దాసు, దడాల. సతీష్ , కొత్తపల్లి.శ్రీను మరియు పాఠశాల ఉపాధ్యాయులు రవిమాస్టర్ , సరమర్ల. మోషేరావు,ఇనకోటి. వీరబాబు,తాటిపాక. కృష్ణ,ముప్పేన.రమణ తదితరులు పాల్గొన్నారు .

## విజయవంతంగా ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ పాదయాత్ర



ది ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ ఆద్వర్యంలో కాకినాడ నుండి అన్నవరం వరకు సోమవారం పాదయాత్ర కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో తూ.గో.జిల్లా అధ్యక్షుడు తోట.సూర్య సుబ్బారావు, జిల్లా సెక్రటరీ కర్రి.నాగేశ్వరరావు, జిల్లా ట్రెజరర్ సయ్యద్ ఖ్రము మరియు జిల్లా కమిటీ మెంబర్ షేక్ గౌష్ మరియు శంఖవరం మండల ఫోటో గ్రాఫర్స్ అధ్యక్షుడు బి.విజయ్ కృపానంద్ కుమార్, సెక్రటరీ బి.నాగేంద్ర,ట్రెజరర్స్ గుల్లా.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ తోట.సూర్య సుబ్బారావు మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 27న మండల సర్వసభ్య సమావేశం

కొయ్యూరు : ఈ నెల 27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఎస్‌కె.రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి గిరిజన సంక్షేమశాఖ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హాజరవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కావున అన్నిశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఉష్ణోగ్రతలు తగ్గుముఖం

కొయ్యూరు : ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చేటుచేసుకొని ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుముఖం పెరిగిన చలి తీవ్రతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. గత రెండు రోజులుగా సాయంత్రం నాలుగు గంటలకే చలి వేస్తుండటంతో ప్రజలు పనిపాట్లు తొందరగా ముగించుకొని ఇళ్లబాట పడుతున్నారు. అలాగే ఉదయం తొమ్మిది కావస్తున్నా చలి వదలకపోవడంతో బయటకు రావడానికి ఆందోళన చెందుతున్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ 18వ వార్షికోత్సవం

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలో కొత్తపేట శివాలయం సమీపంలో నిర్మించిన శ్రీస్వామి అయ్యప్ప దేవాలయం 18వ వార్షికోత్సం సందర్భంగా సోమవారం అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధాన నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, గణేష్, బండారు బంగారుశెట్టి తదితరుల పాల్గొన్నారు.

## 16న హిందూ సాంస్కృతిక సమ్మేళనం

రోలుగుంట : రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వచ్చే నెల 16వ తేదీన హిందూ సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించనున్నట్లు మండల సమరసతా సేవా పౌండేషన్ ధర్మ ప్రచాకర్ గుములూరు సత్తిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిభజనలు, కోలాటాలు, తప్పెటగుళ్ల, కూచిపూడి, సాము, గరిడీలు, గంగిరెద్దులు, హరిదాసులు, భరతనాట్యం, కూచిపూడి, బుడబుక్కలవాడు. జంగమ, దేవర్లు, తదితర కళలు ఒకే వేదికపై ప్రదర్శించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని చెప్పారు.

## జనసేన పార్టీలో బారీగా చేరిక



యలమంచిలి : జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సుందరపు విజయ్‌కుమార్ నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ మునగపాక, సోమలింగపాలెం చెందిన యువత దాదాపు 100 వంది ఆదివారం జనసేన పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయ్‌కుమార్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువత జనసేన పార్టీ వైపు చూస్తుందని ఇక్కడున్న యువత మార్పుకు కోరుకుంటుందని ఇందుకు నిదర్శనమే జనసేనలోకి భారీగా చేరికలు జరగడం అని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం జరుగుతున్న ఆ స్వభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనం బాబ్జీ, లవుడు లోవరాజు, జి. భాస్కర్ ఇతర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహాచలం మార్కెట్ సెంటర్‌లో టీడీపీ పార్టీ సభ్యత్వనమోదు



సింహాచలం : 72 వ వార్డ్ పరిధి సింహాచలం మార్కెట్ మెయిన్ రోడ్డు సెంటర్ లో టీడీపీ పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం 72 వార్డు అధ్యక్షుడు పి వీ నరసింహం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యింది ..టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పీవీ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకొన్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే పార్టీ తరుపున 2 లక్షల రూపాయలు ఇన్సూరెన్సు భీమా మొత్తం మృతుని కుటుంబానికి అందుతుందని సాధారణ మరణానికి పార్టీకార్యకర్తల సహాయ నిధినుండి ఆర్థికసాయం అందుతుందని కనుక ప్రతివక్కరు క్రొత్త సభ్యత్వ నమోదు పాతవాళ్ళు రెన్యూవల్స్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు లంక సత్తిబాబు పంచదార్ల శ్రీనివాస్ గుసిడి బాబు రౌతు రాంబాబు లండ శ్రీను కర్రి పైడిరాజు దొంతలసంతోశ్ గండ్రెడ్డి వెంకటరమణ కంచుబోయిన సింహాద్రి లొడగల వరలక్ష్మి మజ్జి అప్పలనాయుడు ఇతరనాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయకుంటే సమ్మెలోకి దిగుతాం



నాతవరం : రాష్ట్రంలో నియమితులైన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలువుతున్న కంట్రిబ్యూటరీ పింఛన్ పథకం పట్ల గత మూడు సంవత్సరాలుగా ఏపిసిపిఎస్‌ఇఎ ఏర్పడి తీవ్ర నిరసన కార్యక్రమాలు చేస్తుందని ఏపిసిపిఎస్‌ఇఎ మండల ప్రధాన కార్యదర్శి పిఆర్‌ఎం.నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.రాము అన్నారు. ఈ సందర్భంగా నాతవరంలో వారు మాట్లాడుతూ దఫదఫాలుగా జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమాల దాటికి ఇటీవల స్పందించిన ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలా లేదా అనే విషయంపై అధ్యయన కమిటీ నియమిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసిందన్నారు. అయితే ఈ కమిటీ పట్ల ఏపిసిపిఎస్‌ఇఎ తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తుందన్నారు. ఎన్నో ఉద్యోగ కుటుంబాలు ఈ సిపిఎస్ బూతం వల్ల రోడ్డున పడుతున్నారన్నారు. కమిటీ నియామకం అంటూ కాలయాపన చేయడానికేనన్నారు. వెంటనే సిపిఎస్ రద్దు చేయకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబ్కేదర్ విగ్రహానికి పాలాభిషేకం



రావికమతం : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కొత్తకోట డాక్టర్. అంబేద్కర్ కాలనీలో విశాఖజిల్లా దళిత బహుజన సంక్షేమ సమాజం జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న ఆమోదించారన్నారు. ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నాయంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలన చేస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ఉన్న హక్కులు, చట్టాలు, విలువలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు రాజ్యాంగంలో రూపొందించిన హక్కులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.రాజు, సురేష్, ప్రసాద్, అప్పారావు, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని స్వచ్ఛరమిత మండలంగా తీర్చిదిద్దాలి



కొయ్యూరు : మండలాన్ని స్వచ్ఛరహత మండలంగా తీర్చిదిద్దడానికి మండల అధికారులు అందరూ కృషి చేయాలని ఎంపిడిఓ రహమాన్ కోరారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో స్వచ్ఛమిషన్ ఆధ్వర్యంలో మండలంలోని సెక్రటరీలకు, తాపిమేస్త్రిలకు మరుగుదొడ్లు, ఒడిఎఫ్ కోసం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఇఇ వైవి.రమణ మాట్లాడుతూ మండలాన్ని స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దడానికి మండల స్థాయి అధికారులు, సెక్రటరీలు, స్వచ్ఛదూత్‌లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

## కోరంగి అభయారణ్యంలో సందర్శకుల సందడి

తాళ్లరేవు : పవిత్ర కార్తీకమాసం 3వ సోమవారం పురస్కరించుకుని పలు ప్రాంతాలనుండి కార్తీక వనసమారాధనలకు కోరంగి అభయారణ్యం సందర్శకులతో సందడి చేసింది. తాళ్లరేవు2016 జాతీయ రహదారిలో చొల్లంగి వద్ద ప్రముఖ పర్యాటక కేంద్రమైన కోరంగి అభయారణ్యంలోని పెద్ద ఎత్తున సందర్శకులు ఉత్సాహంగా, ఉల్లాసంగా వనసమారాధనలతో గడిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున సందర్శకులు తరలి రావడంతో ఫారెస్టు అధికారులు సందర్శకులకు కావలసిన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రకృతి అందాలను తిలకించేందుకు సందర్శకులు బోట్ షికారు చేశారు.

## సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం సరఫరా చేయాలి

### డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అప్పలరాజు డిమాండ్



నర్సీపట్నం : సంక్షేమ హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి మార్తి అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం అబీద్‌సెంటర్‌లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, మహిళా హక్కులు అమలు అయ్యేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. 1949 నవంబరు 26 న భారత రాజ్యాంగాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. 12 షెడ్యూల్స్ , 395 ఆర్టికల్స్ కలిగిన అతిపెద్ద రాజ్యాంగాన్ని కలిగి ఉన్న భారతదేశంలో హక్కులు ఉల్లంఘన కాకూడదు అన్నారు. మహిళల హక్కుల కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్‌డి ఎస్ నాయకులు యాదగిరి దాసు, హాస్టల్ బాలికలు కోటి, చంద్రకళ, ఉష తదితరులు పాల్గొన్నారు.

## పేతల అభ్యున్నతికి టీడీపీ కృషి - ఎమ్మెల్యే పంచకర్ల



యలమంచిలి, తెలుగుదేశం పార్టీ చేపట్టిన గ్రామ దర్శిని గ్రామ వికాసం కార్యక్రమంలో బాగంగా స్థానిక శాసన సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు యలమంచిలి మున్సిపాలిటీలోని 6వ వార్డు మరియు 17వ వార్డులలో పర్యటించారు. ప్రజలని కలిసి వారి అవసరములను మరియు సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. దీనిలో భాగంగా 17వ వార్డులో ఇటివల మృతి చెందిన గోపిశెట్టి కుమారి (భర్త గోపిశెట్టి రాజేష్)కు మంజూరు ఆయన చంద్రన్న భీమ రూ. 1,95,000/- ప్రొసీడింగ్ కాపీను అందజేసారు. అనంతరం ఏటికొప్పాక గ్రామంలో జరుగుచున్న శ్రీశ్రీశ్రీ బండిమాంబ జతర సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అమ్మవారిని ధర్శించుకొనినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోలుకులూరి విజయబాబు, యలమంచిలి మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్‌రాజు, వైస్ ఛైర్మన్ కొఠారి సంభా, మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టాశ్రీను, మాజీ జడ్పిటిసి సభ్యులు ఆడారి శ్రీధర్ (చిన్న), 6వ వార్డు మరియు 17వ వార్డు కౌన్సిలర్లు ఇతర వార్డు కౌన్సిపర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా చెక్కులను అందజేసిన మంత్రి అయ్యన్న



మాకవరపాలెం : ఇటీవల చేబ్రేలు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మాకవరపాలెం మండలానికి చెందిన తొమ్మిది మంది మృతి చెందిన బాధిత కుటుంబాలకు సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9మందిలో ఐదుగురికి రూ.5లక్షల చెక్కులు అందజేశామన్నారు. మిగిలిన నలుగురికి త్వరలో బీమా మంజూరు అవుతుందన్నారు. అదే విధంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాసరావు ప్రధానమంత్రి నిధుల నుంచి రూ.2లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు అల్లు రామునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, మండల వైస్ ఎంపిపి ఒబ్బలరెడ్డి వెంకటరమణ, మండల నాయకులు యర్రంశెట్టి రాజారావు, యర్రంశెట్టి రమణ, మాజీ మార్కెట్ చైర్మన్ పోతల అప్పలనాయుడు, గ్రామ టీడీపీ అధ్యక్షులు పైల రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను తెలుసుకోవాలి




కొయ్యూరు : రాజ్యాంగం నిర్మించిన నేడు ఎంతో ప్రసిద్ధి చెందిందని విద్యార్థులు మేధావులు ప్రజలు వారికి ఉన్న రాజ్యాంగ బద్ధమైన హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కొయ్యూరు ఎస్సై రుక్మంధరావు, కళాశాల ప్రిన్సిపాల్ బి.సత్యరాజు అన్నారు. సోమవారం రాజ్యాంగ హక్కులు కల్పించిన రోజును పురస్కరించుకొని కాకరపాడు కూడలి నుండి రాజేంద్రపాలెం కూడలి వరకు జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. అనంతరంహక్కులను తెలుసుకోవాలని కోరారు. అనంతరం అంబేద్కర్‌విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో పిడి సంతోషి, నారాయణరావు, వరలక్ష్మి, బడుగు రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ..

కంచరపాలెం : జీవీఎంసీ 39 వార్డ్ గాంధీనగర్ లో విశాఖ ఎస్సీసెల్ అధ్యక్షుడు రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు .వరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎస్సీసెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ తెలుగుదేశం పార్టీ

అటు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ ఉల్లంఘన చేస్తున్నాయని ఎద్దేవ చేశారు.

రాష్ట్రంలో నాలుగేళ్లుగా రాక్షసపాలన సాగుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైరెక్షన్‌లో దిగువ స్థాయి నాయకులు ప్రభుత్వ ఉద్యోగులపైన, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైన దాడులు చేస్తు న్నారని మండిపడ్డారు.

రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు అదే రాజ్యాంగ విలువలను కాపాడ కుండా రాక్షసుల్లా ప్రవర్తించడం చూసి సభ్యసమాజం తలదించు కుంటోందని వ్యాఖ్యా నించారు.

కార్యక్రమంలో పైడి శ్రీను, తాటిపూడి వెంకట్ ,నిడిగట్ల సత్యనారాయణ ,అప్పల రాజు, శ్యామ్, అప్పారావు ,అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు పాల్గొన్నారు .



# చిత్రభాను

## యుద్ధ విజేత రామ

రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం వినయ విధేయ రామ. బోయపాటి శ్రీను దర్శకుడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. కైరా అద్వాణీ కథానాయిక. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్ర టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. రేయ్..నువ్వు పందెం పరశురాం అయితే ఏంట్రా..ఇక్కడ రామ్..రామ్ కొణిదెల అంటూ రామ్‌చరణ్ ఆవేశంగా హెచ్చరిస్తున్న డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. యుద్ధ విజేత రామ..వినయ విధేయ రామ..అంటూ బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ ఓవర్ రొమాంచితంగా సాగింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతాన్నందించారు. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.





## పాటకు 60 లక్షలు!

గోవా బ్యూటీ ఇలియానా తెలుగులో రీఎంట్రీ ఇచ్చిన చిత్రం అమర్ అక్బర్ ఆంటోని. దాదాపు ఆరేళ్ల విరామం తరువాత ఆమె నటించిన చిత్రమిది. ఈ సినిమా తరువాత ఇలియానా ఓ ప్రత్యేక గీతంలో నటించడానికి అంగీకరించినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే...రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం వినయ విధేయ రామ. బోయపాటి శ్రీను దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. కాగా ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతం కోసం చిత్ర బ ృందం ఇలియానాను సంప్రదించారట. బోయపాటి ఆఫర్‌ను అంగీకరించిన ఇలియానా ప్రత్యేక గీతం కోసం 60 లక్షలు డిమాండ్ చేసిందని తెలిసింది. ఇలియానా డిమాండ్‌ను ద ృష్టిలో పెట్టుకుని చిత్ర వర్గాలు ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని, త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాల్ని చిత్ర బ ృందం వెల్లడించనున్నట్లు సమాచారం.



## మహర్షి చిత్రానికి కళ్ళు చెదిరే డీల్..

సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న తాజా చిత్రం మహర్షి. వంశీ పైడి పల్లి దర్శత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. భారీ బడ్జెట్ లో రూపొందిస్తున్న ఈ చిత్రంలో మహేష్ ని వంశీ పైడిపల్లి సరికొత్త కోణంలో చూపించబోతున్నాడు. దిల్ రాజు, అశ్వినీదత్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబందించిన ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ చిత్ర ఫస్ట్ లుక్ విడుదలైన సందర్భంలో హిందీ శాటిలైట్ హక్కులకు భారీ డిమాండ్ నెలకొని ఉన్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. మహర్షి చిత్ర హిందీ శాటిలైట్ హక్కుల కోసం దిల్ రాజు మొదట 25 కోట్ల భారీ మొత్తం డిమాండ్ చేసినట్లు టాలీవుడ్ లో వార్తలు వినిపించాయి. బాహుబలిని పక్కన పెడితే అప్పటికి రంగస్థలం చిత్రం 22 కోట్లతో రికార్డు స ృష్టించింది. దీనితో తెలుగు సినిమాకు హిందీ మార్కెట్ లో ఉన్న క్రేజ్ ద ృష్టిలో పెట్టుకుని దిల్ రాజు 25 కోట్లు డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. తెలుగు సినిమాకు తెలుగు చిత్రాన్ని హిందీ లో డబ్ చేసి యూట్యూబ్ లోకి వదిలితే చాలు గంటల్లోనే మిలియన్ల కొద్దీ వ్యూస్ దూసుకొస్తున్నాయి. ఇటీవల హిందీ సంస్థల కన్ను తెలుగు సినిమాపై పడింది. ఎంత ధర వెచ్చించి అయినా శాటిలైట్ హక్కులు సొంతం చేసుకునేందుకు ఎగబడుతున్నారు. కళ్ళు చేరెరే డీల్ దిల్ రాజు 25 కోట్లు డిమాండ్ చేసినప్పటికీ ఓ సంస్థ 20 కోట్లు వెచ్చించి మహర్షి చిత్ర హిందీ శాటిలైట్ హక్కులు సొంతం చేసుకునేందుకు ముందుకు వచ్చిందట. ఈ మేరకు దిల్ రాజు వారితో డీల్ కుదుర్చుకున్నట్లు చెబుతున్నారు. వరుసగా మూడు చిత్రాలు ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత సూపర్ హిట్ గా నిలిచింది. ఈ చిత్ర హక్కులు 18 కోట్లకు అమ్ముడయ్యాయి. అరవింద సమేత 18 కోట్ల వద్దే ఆగిపోవడంతో దిల్ రాజు 20 కోట్ల డీల్ కు అంగీకారం తెలిపాడట. హిందీ శాటిలైట్ హక్కుల విషయంలో రంగస్థలం, మహర్షి, అరవింద సమేత చిత్రాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి.



## షాకిచ్చిన హీరోయిన్..

బుల్లి తెరపై సత్తా చాటిన షమ సికిందర్ ప్రస్తుతం వండి తెరపై రాణిస్తోంది. హీరోయిన్లకు వరుస విజయాలు దక్కుతోంటే అవకాశాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. కానీ సరైన విజయం లేకుంటే మాత్రం ఎంత అందం ఉన్నా, నటనలో అద్భుతమైన ప్రావీణ్యం ఉన్నా అవకాశాలు కోసం కష్టపడాల్సిందే. షమ సికిందర్ కూడా ఈ కోవకు చెందిన బ్యూటీనే. ఇటీవల షమ సికిందర్ క్రేజ్ పెంచుకునేందుకు, అభిమానులకు చేరువయ్యేందుకు అందాల ఆరబోతని మార్గంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అందాల ఆరబోత అందరు హీరోయిన్లు చేసే పనేగా అని అనిపించవచ్చు. కానీ షమ ఇందులో కూడా డిఫెరెంట్ గా ట్రై చేస్తోంది. షమ సికిందర్ 37 ఏళ్ల వయసుతో సీనియర్ హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. ఈ వయసులో కూడా అమ్మడి



అందాల ఆరబోత చూస్తే మతి చెదిరిపోతుంది. షమ సికిందర్ 2003 లోనే టీవీరంగంలోకి అడుగుపెట్టింది. బుల్లితెర నటిగా రాణిస్తూ సినిమాల్లో కూడా అవకాశాలు అందుకుంది. షమ సికిందర్ కు నటిగా, అందాల తారగా గుర్తింపు లభించింది కానీ హీరోయిన్ గా స్టార్ స్టేటస్ ని అందుకోలేకపోయింది.

## పోలీస్ కవచం



బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శ్రీనివాస్ మామిళ్ల దర్శకుడిగా పరిచయమవుతున్నారు.

కాజల్ అగర్వాల్, మెహరీన్ కథానాయికలు. వంశధార క్రియేషన్స్ పతాకంపై నవీన్ సొంటినేని నిర్మిస్తున్న ఈ చిత్రానికి కవచం అనే పేరును ఖరారు చేశారు. శు క్రవారం ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ బెల్లంకొండ శ్రీనివాస్ తొలిసారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్న చిత్రమిది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విలన్‌గా బాలీవుడ్ నటుడు నీల్‌నితిన్ ముఖేష్ నటిస్తున్నారు. టాకీ పూర్తయింది. సరికొత్త నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. హర్షవర్ధన్‌రాణే, పోసాని క ృష్ణమురళి, సత్యం రాజేష్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం:తమన్, ఛాయాగ్రహణం: చోటా కె. నాయుడు, ఆర్ట్: చిన్నా.

## వివాదంలో సంజయ్ దత్..



బాలీవుడ్ హీరో సంజయ్ దత్ మరో వివాదంలో చిక్కుకున్నాడు. దీపావళీ పండుగ కవరేజ్ కోసం వెళ్లిన మీడియో ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లను దూషించడం చర్చనీయాంశంగా మారింది. దీవాళీ పండగ సందర్భంగా సంజయ్ దంపతులు తమ నివాసంలో భారీ రేంజ్‌లో విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లను దూషిస్తూ ఉన్న వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. ఆ వీడియోలో సంజయ్ దత్ ఏమన్నారంటే.. దీపావళీ పండుగ రోజైనా ఇంటికి పోవాలని లేదా బాస్టర్డ్స్ అంటూ తన నివాసం వద్ద గుమ్మిగూడిన ఫొటోగ్రాఫర్ల బ ృందాన్ని సంజయ్ దత్‌ను దూషించారు. దీపావళీ పండుగను జరుపుకోవాలా లేదా? మా యజమాని కవర్ చేయమని చెప్పాడని అనగా.. మీ బాస్ అమ్మ.. అంటూ రాయలేని విధంగా దూషించాడు. దానిని వీడియోలో బంధించి మీడియాలో లీక్ చేశారు. సంజయ్ తీరుపై గరం సంజయ్ దూషిస్తున్న వీడియోను ఓ నెటిజన్ షేర్ చేశాడు. దాంతో నెటిజన్లు షాక్ అయ్యారు. సంజయ్ దత్ తీరును దుయ్యబట్టారు. ఇలాంటి వ్యక్తి జీవిత చరిత్రకు రూ.300 కోట్లు వచ్చాయా? రౌడీ.. చెత్త వ్యక్తి అంటూ నెటిజన్లు శాపనార్థాలు పెట్టారు.

## స్వేచ్ఛా విహారి హిప్పీ



ఆర్‌ఎక్స్100 చిత్రం ద్వారా తెలుగు చిత్రసీమలో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు యువహీరో కార్తికేయ. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం హిప్పీ ప్రారంభమైంది. వీ క్రియేషన్స్ పతాకంపై టీఎన్ క ృష్ణ దర్శకత్వంలో కలైపులి థాను నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి చిత్ర నిర్మాత క్లాప్‌నిచ్చారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ తెలుగులో నాకు తొలి స్ట్రెయిట్ చిత్రమిది. హిప్పీ అంటే ఎలాంటి బాదరబందీ లేకుండా స్వేచ్ఛగా ఉండేవాడని అర్థం. ఈ చిత్ర కథ అలాగే ఉంటుంది. కార్తికేయ శరీరభాషకు చక్కగా సరిపోయే చిత్రమిది అన్నారు. కెరీర్ ఆరంభంలోనే కలైపులి థాను వంటి అగ్రనిర్మాతతో సినిమా చేసే అవకాశం రావడం అద ృష్టంగా భావిస్తున్నాను. ఈ చిత్రం నా కెరీర్‌ను మరో మెట్టెక్కిస్తుందనే విశ్వాసంతో ఉన్నాను అని కార్తికేయ చెప్పారు. నిర్మాత మాట్లాడుతూ రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుతాం. ఆ తర్వాత శ్రీలంకలో భారీ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నాం అన్నారు. జేడీ చక్రవర్తి, దిగంగన, జబ్బాసింగ్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: ఆర్.డీ.రాజశేఖర్, సంగీతం: నివాస్ కె ప్రసన్న, మాటలు: టీఎన్ క ృష్ణ, కాశీ నడింపల్లి, ఆర్ట్: మిలన్ ఫెర్నాండేజ్.






భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మహానగరం ఆర్కే బీచ్‌లో సోమవారం ఉదయం భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో వైఎస్సార్ సీపీ తూర్పు నియోజక సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్‌తోపాటు ఏయూ విద్యార్థులు, ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల యువత, నాయకులు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు సహించేదిలేదు

## - బాబు డైరెక్షన్‌లో పవన్ యాక్షన్ - వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్



విశాఖ సిటీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ అందిస్తుంటే.. లింగమనేని నిర్మాతగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ యాక్టింగ్ చేస్తున్నారని వైఎస్సార్ సీపీ విశాఖ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ విమర్శించారు. టీడీపీ వ్యతిరేక ఓట్లు వైఎస్సార్ సీపీకి రాకుండా ఉండేందుకే పవన్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం రాజ్యాంగ ఆవిష్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్ ఐదు కిలోమీటర్లు నడిస్తే ఆపసోపాలు పడతారని అన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం మూడు వేల కిలోమీటర్లకుపైగా నడిచారని తెలిపారు. పవన్ ఇల్లు నిర్మించిన స్థలం లింగమనేనిది కాదా? అని సూటిగా ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం తాత్కాలిక భవనాల పేరిట కోట్ల రూపాయలు వృథా చేస్తున్న పవన్ నోరు మెదపరని మండిపడ్డారు. బాక్సైట్ కోసం మాట్లాడే అర్హత పవన్‌కు లేదన్నారు. నాడు గిరిజనులు నష్టపోతారని వైఎస్సార్ బాక్సైట్ తవ్వకాలు నిలిపివేస్తే.. ఇప్పుడు వైఎస్ జగన్ చింతపల్లిలో సభ పెట్టి గిరిజనులకు బాసటగా నిలిచారని అన్నారు. జననేతపై అసత్య ఆరోపణలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, నగర సమన్వయకర్తలు పి.వి. రమణ మూర్తి (దక్షిణం), వంశీకృష్ణ శ్రీనివాస్ (తూర్పు), తిప్పల నాగిరెడ్డి (గాజువాక), అదనపు కార్యదర్శులు రవిరెడ్డి, పక్కి దివాకర్, అధికార ప్రతినిధులు కొయ్య ప్రసాద్‌రెడ్డి, జాన్ వెస్లీ, మహిళా విభాగం అనుబంధ సంఘాల ప్రతినిధులు షీలా వెంకట లక్ష్మీ, శ్రీదేవి వర్మ, రాధ, సబీరా బేగం, యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, శ్యామ్ కుమార్‌రెడ్డి, బోని శివరామకృష్ణ, కే ఆర్ పాత్రుడు వాసు గౌడ, షరీఫ్, రాజబాబు, తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్, మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

## హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప



విశాఖపట్నం : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి కిడారి శ్రావణ్, అర్బన్ జిల్లా మరియు రూరల్ జిల్లా అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, ప్రభుత్వ విప్ గణబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా శ్రీనువాసరావు, విశాఖ పార్లమెంటు కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, వెలగపూడి రామ కృష్ణబాబు, కెఎస్ఎస్ఎన్.రాజు, పీలా గోవింద సత్య నారాయణ, మాడుగుల ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, మత్స్యరాశ మణికుమారి, చోడే వెంకట పట్టాభిరామ్, బుద్ద నాగ జగదీష్, శాసన సభ్యులు ఎస్.ఎ.రెహమాన్, గంటెల సుమన, మహమ్మద్ నజీర్, రజక కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ, పర్యవేక్షకులు పెచ్చెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు సుమారుగా 70 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు జరుగుతున్నందున నాయకులను ఆయన అభినందించారు. నియోజకవర్గాల వారీగా నిర్దేశిత సభ్యత్వ నమోదు కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. గ్రామస్థాయిలో ప్రజలందరికీ ఉపయోగపడి అవసరమయినటువంటి ప్రాథమిక సదుపాయాలన్నీ ఈ నాలుగున్నర ఏళ్ళలో సమకూర్చడం జరిగిందని ఆయన అన్నారు. బూత్ కన్వీనర్ల ట్రైనింగ్ ప్రోగ్రాం అన్ని నియోజకవర్గాలు పూర్తి చేశారని సేవా మిత్ర ట్రైనింగ్ ప్రోగ్రాం జిల్లా కమిటీ కార్యాలయంలో జరుగుతున్నాయని త్వరితగతిన సేవా మిత్ర ట్రైనింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఇన్‌ఛార్జులకు ఆయన ఆదేశించారు.

# సింహాద్రినాధుని బంగారం ఎస్‌బిఐకి అప్పగింత



సింహాచలంః శ్రీ సింహాద్రి నాధునికి భక్తులు సమర్పించిన 1 కేజీ 770 గ్రాముల వివిధ బంగారు ఆభరణాలను గోల్డ్ బాండ్ స్కీం క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి అధికారులు సమక్షంలో అప్పగింత కార్యక్రమం సింహగిరిపై సోమవారం జరిగింది. ఈ స్కీం క్రింద అప్పన్నకి 2.5 వార్షిక వడ్డీ చొప్పున 5 ఏళ్ల కాలపరిమితిలో ఈ స్కీం వర్తిస్తుంది. కాలపరిమితి అనంతరం స్వామి వారి బంగారం తిరిగి తీసుకొను వెసులుబాటు కలదు . ఈ అప్పగింత కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్, డిప్యూటీ కమీషనర్ దేవాదాయ శాఖ విశాఖపట్నం ఎన్ వి యెస్ ఎన్ మూర్తి ,సూపరింటెండెంట్ దేవాదాయ శాఖ, విశాఖ పి ఆర్ కె పరమ హంస ,వీ వీ ఆర్ కె ప్రసాద్ ,జ్యువలరీ వెరిఫికేషన్ అధికారి కాకినాడ, శ్రీ శ్రీనివాసా గోల్డ్ అప్రైజర్ కాకినాడ ,కామేశ్వర రావు గోల్డ్ బాండ్ స్కీం మేనేజర్ ఎస్ బి ఐ విశాఖ ,సౌమిత్రి ఎస్‌బిఐ సింహాచలం మరియు దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# బాలికలు చాంపియన్లుగా ఎదగాలి

## రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : జిల్లాలోని బాలికలు జాతీయ, అంతర్జాతీయ చాంపియన్లుగా ఎదగాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిలషించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో జరుగుతున్న జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల బాలికల క్రీడోత్సవాలలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న బాలికలలో అంతర్గతంగా ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేం దుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ఆటల వల్ల శారీరక, ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో మెరుగు అవుతుందన్నారు. ఆటల్లో మెలకువలను తెలుసుకొని ప్రావీణ్యత సాధించాలన్నారు. ఆటలు, క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని పెద్ద మొత్తంలో నిధులు సమకూరుస్తున్నట్టు ఆయన వివరించారు.

ఉపాధి హామీ పథకంలో కళాశాలలకు ప్రహరీలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆటల సామగ్రిని సరఫరా చేస్తున్నామన్నారు. ఇటువంటి పోటీలకు వచ్చిన క్రీడాకారులకు మంచి భోజనం సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వ బడ్జెట్ తక్కువగా ఉన్నట్లయితే స్థానిక సంస్థల నుండి సహకారం తీసుకోవాలన్నారు. అనంతరం మంత్రి క్రీడాకారిణిలు తో కలిసి భోజనం చేశారు.25వ తేదీ నుండి 27 వ తేదీ వరకు జరిగే ఈ ఆటల పోటీలలో విశాఖ జిల్లాలోని 20 కళాశాలల కు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గంటున్నారు. ఖో ఖో, కబాడీ, వాలీబాల్, టెన్నికాయిట్, త్రో బాల్ ఆటలలో పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొండ్రు మురళి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఆర్ఐఐపి.నగేష్ కుమార్, డివిఈవి డాక్టర్ ఎన్‌వివిఎన్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలకు గీతం జట్టు



సాగర్‌నగర్‌: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల 27వ తేదీ నుంచి జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీలలో పాల్గొనే గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టును సోమవారం ఎంపిక చేసినట్లు గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా ఇంజనీరింగ్ విద్యార్థిని టి.ప్రజ్ఞ వ్యవహరిస్తారని, సభ్యురాలుగా ఎమ్. అలేఖ్య వ్యవహరిస్తారని తెలిపారు.



మురళీనగర్‌లో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ సముదాయంలో వేంచేసియున్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకుడు భానుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com